
మరిపెడలో మాట్లాడుతున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

మానుకోటలో బీఆర్ఎస్‌దే గెలుపు

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

మరిపెడ, మే 10: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్ల ఊకల్, బురహన్‌పురం, అనేపురం, యల మంచిలి తండా, మున్సిపల్ కేంద్రంలోని వివిధ వార్డుల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో సాగు, వాణిజ్య రంగాల్లో విశేషమైన ప్రగతి జరిగిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ పల్లెలు జాతీయస్థాయి ప్రగతి సాధించినట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాలుగు నెలల పాలనలోనే కరువు కోరలు కనిపిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కారు గుర్తుకు ఓటు వేసి కవితమ్మను గెలిపించాలన్నారు. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, రామడుగు అచ్యుత్‌రావు, ఎంపీపీ అరుణా రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీంద్రనాయక్, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్లు పానుగోత్ వెంకన్న, మాచర్ల ప్రవంతీ భద్రయ్య, సయ్యద్ లతీఫ్, మక్సూద్, దిగజర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

డోర్నకల్ పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి

డోర్నకల్/కురవి, మే 10: పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష అన్నారు. శుక్రవారం ధరావత్ తండాలో నమోదైన 5 డెంగీ పాజిటివ్ కేసులను పరిశీలించారు. తండాలో దోమల పెరగకుండా చర్యలు చేపట్టాలని వైద్య సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీలో నేషనల్ ప్రోగ్రామ్స్ సక్రమంగా నిర్వహించాలన్నారు. అనంతరం దోమలు మందు స్ప్రే చేయించారు. కురవి మండలం బలపాల పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాల్లో సంతృప్తికరంగా వైద్యసేవలు ఉండాలని, అన్ని జాతీయ కార్యక్రమాలు అమలు కావాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో కాన్పుల ప్రాముఖ్యత గురించి గర్భిణులకు అవగాహన కల్పించాలని సూచించారు. సికిల్ సెల్ స్క్రీనింగ్ ఎస్టీ ప్రజలకు అందుబాటులో ఉందని, ఈ స్క్రీనింగ్ సంబంధించి రోజువారి నివేదికలు పంపాలని ఆదేశించారు. కీటక జిల్లా నియంత్రణ అధికారి సుధీర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జున రావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, సీహెచ్‌వో వీరబాబు, బలపాల పీహెచ్‌సీ వైద్యాధికారి స్రవంతి, డాక్టర్ యశస్విని తదితరులు పాల్గొన్నారు.

సిగ్నల్‌తండాకు రోడ్డు నిర్మాణం

డోర్నకల్, మే 10 : సిగ్నల్‌తండా ప్రజలు తమకు రోడ్డు నిర్మించకుంటే పార్లమెంట్ ఎన్నికలను బైకాట్ చేస్తున్నట్లు బుధవారం రోడ్డుపై ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా అధికారులు స్పందించారు. మున్సిపల్ కమిషనర్ నరేశ్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణవేణి, సీఐ ఉపేందర్‌రావు తండా ప్రజలతో గురువారం మాట్లాడారు. వారి సమస్య వివరాలు అడిగి తెలుకున్నారు. శుక్రవారం తండాకు మంజూరైన ఐటీడీఏ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

సిగ్నల్ తండాకు నిర్మిస్తున్న రోడ్డు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

REAL ESTATE

★మీ ఇంటి ఖాళీ స్థలాలను, వ్యవసాయ భూములను మాకు డెవలప్‌మెంట్‌కు ఇచ్చి మీరు ఆశించినంత పొందండి. వెంటనే సంప్ర:
Cell: 9394326111, 7981174745
NTW-314601

FARM LANDS 100 ACRES @ YADADRI JANAGAON 2500/- HMDA APPROVED FREE Fencing & Gate DREAM HOMES REALTY 9542415599 9989099500

RECRUITMENT
jobs Apply Now!
★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565


మహబూబాబాద్ రూరల్ : ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు కవితారాంజీనాయక్

బయ్యారం : కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్ పర్సన్ బిందు

నెల్లికుదురు : కారుగుర్తుకు ఓటు వేయాలని సీతారాంపురంలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి

ముమ్మరంగా ఇంటింటా ప్రచారం

పార్లమెంట్ ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం ముమ్మరంగా ఇంటింటా ప్రచారం కొనసాగించాయి. ప్రచార పత్రాలు పంచడంతోపాటు డమ్మీ ఈవీఎంపై 2వ నంబర్ బటన్ నొక్కి కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని మళ్లీ నమ్మి మోసపోవద్దని సూచించారు. కవితను గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతుక అవుతుందని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

- చివరికి చేరిన ఎన్నికల ప్రచార ఘట్టం
- విస్తృతంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మహబూబాబాద్ రూరల్: ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీ కవిత కూతురు మహతి, కుమారుడు నయన్

డోర్నకల్‌లో..

బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం

మహబూబాబాద్ రూరల్ : బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు కవితా రాంజీనాయక్ అన్నారు. శుక్రవారం పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం బలరాంతండా, అమనగల్, గుండాలగడ్డ తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ గెలిచిందని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం అవే మాటలు మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసిందన్నారు. నాయకులు ఉప్పలయ్య, అనిల్, జనార్దన్, ఎల్లయ్య, పాల్గొన్నారు.

కవిత కూతురు, కొడుకు ప్రచారం

మహబూబాబాద్ పట్టణంలోని బేతోలులో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత కూతురు మహతి, కుమారుడు నయన్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి తమ అమ్మను గెలిపించాలని కోరారు. స్థానిక సమస్యలపై ప్రశ్నించే గొంతుక అవుతుందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. బీఆర్ఎస్ నాయకులు షేక్ ఖాదర్ బాబా, సంతోష్, రాంజీనాయక్ పాల్గొన్నారు.

కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి

డోర్నకల్: బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకుడు కాలా యశోధర్ జైన్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలోనే మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు చంటి, గణేశ్ ఠాకూర్, ఉదయ్, శ్రీను పాల్గొన్నారు.

కాంగ్రెస్ వచ్చాకే ప్రజలకు కష్టాలు

నర్సింహులపేట: కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే ప్రజలకు కష్టాలు ప్రారంభమయ్యాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో, తండాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, గుగులోత్ రవి, నెలకుర్తి సత్తిరెడ్డి, బండ భిక్షం రెడ్డి, పాతూరి మధురెడ్డి, రమేశ్‌రెడ్డి, వెంకన్న, రమేశ్, రమేశ్, నర్సయ్య ఉన్నారు.

మళ్లీ మోసపోతే.. గోస పడుతరు

నెల్లికుదురు: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయాం.. ఇప్పుడు మళ్లీ మోసపోతే గోసపడుతామని జడ్పీటీసీ మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు కాచికల్, ఎర్రబెల్లిగూడెం, సొసైటీతండా, సీతారాంపురం గ్రామాల్లో వేర్వేరుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు ఓటు ఎందుకు వేయాలో ఆలోచించాలన్నారు. నాడు ఇవ్వని హామీలను కూడా కేసీఆర్ అమలు చేశారని తెలిపారు. సొసైటీ చైర్మన్ కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ మండల ప్రధానకార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ రావు, ఎంపీటీసీ వెన్నాకుల వాణి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు అనిల్, పట్టణ అధ్యక్షుడు గొట్టిముక్కుల ఆదిరెడ్డి, ఎర్రబెల్లి నవీన్ రావు, బొడ్గం భిక్షంరెడ్డి, హెచ్ అశ్విన్, శ్రీనివాస్, కిరణ్, వీరభద్రం, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఇనుగుర్తి: పూజలు చేస్తున్న హరీశ్‌నాయక్

రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే

ఇనుగుర్తి: రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ జాటోత్ హరీశ్‌నాయక్ అన్నారు. శుక్రవారం అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా మండలంలోని అయ్యగారి పల్లిలోని హనుమాన్ దేవాలయంలో మహబూబాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎంపీగా కవిత గెలుస్తేనే తెలంగాణ గొంతుక ఢిల్లీలో వినిపిస్తుందన్నారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. ప్రచారంలో ఎంపీటీసీ మంజుల మంగ్యానాయక్, మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మంగ్యానాయక్, మలిశెట్టి రవి పాల్గొన్నారు.

జాటోత్‌తండాలో..

కురవి: శుక్రవారం మండలంలోని బీబీనాయక్ తండా గ్రామ పంచాయతీ పరిధి జాటోత్‌తండాలో మాజీ సర్పంచ్ బోడ శ్రీను ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మాలోత్ దలసింగ్, బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ బోడ శ్రీను మాట్లాడుతూ కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. యువ నాయకులు ప్రకాశ్, జాటోత్ మల్సూర్, బోడ వెంకన్న, గుగులోత్ ఉపేందర్, భూక్యా రవి, వీరన్న, దస్రు, నెహ్రూ, హనుమంతు, పకీర, రాందాస్, జవహర్‌లాల్, సురేశ్, సెట్రం, రాజేందర్, దేవేందర్, బావుసింగ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మెడలు వంచాలి

బయ్యారం: జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు శుక్రవారం మండలంలోని కాచనపల్లి, ఉప్పలపాడు, జగ్గుతండా, బయ్యారం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పార్లమెంట్‌లో అనేక సమస్యలపై ప్రశ్నించిన కవితను మరోసారి గెలిపించాలని కోరారు. నాయకులు శ్రీకాంత్‌నాయక్, గంగుల సత్యనారాయణ, ఏనుగుల ఐలయ్య, లక్ష్మణ్‌నాయక్, బండమీది సంపత్, శ్రీను పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

దంతాలపల్లి: బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోసం మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శుక్రవారం గడపగడపకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఎంపీటీసీలు వెంకన్న, రమణారెడ్డి, రాములు, చంద్రమౌళి, రామకృష్ణ, వీరస్వామి, రామ్మూర్తి, అవిలయ్య, యాకయ్య, రామ్మూర్తి, ధర్మయ్య, సత్తయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ మోసం

పెద్దవంగర: ఆరు గ్యారెంటీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టించిందని పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీరాం సంజయ్‌కుమార్, సుధీర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటా కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీరాం రాము, లక్ష్మయ్య, గద్దల వెంకన్న, నారాయణ, బిక్షపతి, సమ్మయ్య, యాకయ్య, టైటస్, అనుదీప్, కృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

కురవి: బోడభూక్యాతండాలో..

నర్సింహులపేటలో..

దంతాలపల్లి : ప్రచారం చేస్తున్న నాయకులు

పెద్దవంగర : ఇంటింటా ప్రచారం చేస్తున్న నేతలు

తెలంగాణ హక్కుల కోసం కొట్లాడేది బీఆర్ఎస్సే

మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

కేసముద్రం/గూడూరు, మే 10: తెలంగాణ హక్కుల సాధన కోసం పార్లమెంట్‌లో కొట్లాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ప్రజలు గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. బీఆర్ఎస్ లోక్‌సభ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు కోరుతూ కేసముద్రం మండలం పెనుగొండ, గూడూరు మండలం గూడూరు, మచ్చర్ల గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డితో కలిసి శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేయగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేశ్, కముటం శ్రీను, కొమురయ్య, లింగాల పిచ్చయ్య, మోడం రవీందర్‌గౌడ్, వెంకన్న, రమేశ్, జగన్, కుమారస్వామి, బాలు పాల్గొన్నారు. జిల్లా నాయకులు సంపత్‌రావు, వేణుగోపాల్‌రెడ్డి, నూకల సురేందర్, యశ్‌పాల్‌రెడ్డి, వేణుమాధవ్‌రెడ్డి, కిషన్, కటార్ సింగ్, వెంకన్న, ఎడ్ల రమేశ్, వల్లేపు శ్రీనివాస్, సోము, రామన్ననాయక్, బోడ ఎల్లయ్య, రహీం, ఐలయ్య, రవీందర్, సురేశ్, అహ్మద్, శంకర్, కొమురయ్య పాల్గొన్నారు.

కేసముద్రం : ఓటు అభ్యర్థిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

టీచర్ల బదిలీ ప్రక్రియను ప్రారంభించాలి

తొర్రూరు, మే 10: టీచర్ల బదిలీ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏ మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌సీటీఈ వివరణ, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు మేరకు టెట్‌పై అడ్డంకులు తొలగినందున ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు. ఎన్నికల తర్వాత ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులను తీవ్ర గందరగోళానికి గురిచేసిన టెట్ అంశంపై రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ సమస్యను పరిష్కరించని కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఏ శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ స్వప్న, జిల్లా కోశాధికారి కే నాగమల్లయ్య, కార్యదర్శులు ఏ వెంకన్న, డీ హుస్సేన్, ఎన్ జనార్ధనాచారి, కే భిక్షపతి, మంజుల, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి

ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

నెల్లికుదురు, మే 10: ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం గా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తొర్రూరు సీఐ సంజీవ్ అన్నారు. మండలంలోని వావిలాల, ఆలేరు, చిన్నముప్పా రం, రాజుల కొత్తపల్లి, కాచికల్, ఎర్రబెల్లిగూడెం, మేచరాజుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎస్సై కే క్రాంతి కిరణతో కలిసి పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను అడిగి తెలుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యా ప్తంగా 30 ప్రదేశాల్లో 54 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. 54 పోలింగ్ కేంద్రాలను 5 రూట్లు గా విభజించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుం డా బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన కారు.. తల్లీ కొడుక్కు తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్, మే 10 : బైక్‌ను కారు ఢీకొట్టగా తల్లీ కొడుక్కు తీవ్ర గాయాలైన ఘటన పట్టణంలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఆకుల లక్ష్మయ్య కాలనీకి చెందిన తల్లీకొడుకులు గుగులోత్ సరోజ, చింటు వ్యవసాయ మార్కెట్‌కు బైక్‌పై వెళ్లారు. పని పూర్తి చేసుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా వేగంగా ఓ కారు స్థానిక సుధాకర్ పెట్రోల్ బం క్ వద్ద ఢీకొంది. దీంతో ఇద్దరి తలలకు, కాళ్లకు బలమైన గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానికులు చికిత్స కోసం ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.

అసంక్రమిత వ్యాధులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి

మహబూబాబాద్, మే 10 : అసంక్రమిత వ్యాధులపై వైద్యులు ప్రత్యేకంగా దృష్టిసారించి, వాటిని నియంత్రించేందుకు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి బీ కళావతి బాయి ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో జిల్లాలోని వైద్యాధికారులతో వివిధ రకాల వ్యాధుల నియంత్రణపై జిల్లా వైద్యాధికారి కళావతిబాయి సమీక్షించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో అందుబాటులో ఉన్న 12 రకాల ఆరోగ్య సేవలను వైద్యాధికారులు, పల్లె దవాఖాన వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీలు రోగులకు అందించాలని సూచించారు. నోటి ఆరోగ్య సంరక్షణపై డాక్టర్ వసుమతి, కంటి సమస్యలపై డాక్టర్ ఫ్లారెన్స్, మానసిక ఆరోగ్య సమస్యలకు స్క్రీనింగ్‌లపై డాక్టర్ రాధిక, ఉపశమన, వృద్ధుల ఆరోగ్య సంరక్షణపై డాక్టర్ అనిత, అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్, నివారణ, నియంత్రణపై డాక్టర్ నాగేశ్వర్ రావు, ఈఎన్టీ సేవలపై డాక్టర్ రాజేశ్ వైద్యులకు శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష, ప్రోగ్రాం అధికారులు నాగేశ్వర్ రావు, సుధీర్‌రెడ్డి, వైద్యులు శ్రవణ్, విజయ్ కుమార్, మాస్ మీడియా అధికారి ప్రసాద్, సీహెచ్‌వో కృష్ణార్జునరావు, ఆరోగ్య బోధకులు మహేందర్‌రెడ్డి, కేవీ రాజు, పురుషోత్తం, గీత, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, డీపీఎంవో రవీందర్‌రావు, డీపీఏ రుక్ముద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

దోస్త్ రిజిస్ట్రేషన్ షురూ

మహబూబాబాద్ రూరల్, మే 10 : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందేందుకు దోస్త్ రిజిస్ట్రేషన్ కొనసాగుతోందని నూకల రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ డీ రాజు తెలిపారు. శుక్రవారం కళాశాలలో దోస్త్ బ్రోచర్‌ను అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కళాశాలలో ప్రవేశాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ నెల 6 నుంచే ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రవేశాలు పొందే విద్యార్థులు తమ సెల్, ఆధార్ నంబర్లను అనుసంధానం చేసుకోవాలని, సెల్‌కు వచ్చిన ఓటీపీ ఆధారంగా రిజిస్ట్రేషన్ అవుతుందని తెలిపారు. ప్రవేశాలు పొందే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్స్ వెంట తీసుకురావాలని చెప్పారు. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో ఓపీ రిజిస్ట్రేషన్

మహబూబాబాద్, మే 10 : క్యూఆర్ కోడ్‌తో ఓపీ రిజిస్ట్రేషన్ సేవలు అందించనున్నట్లు డీఎంఈ డాక్టర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన దవాఖానలో క్యూఆర్ కోడ్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఎంఈ మాట్లాడుతూ ఇప్పటివరకు క్యూలో నిలబడి ఓపీ రిజిస్ట్రేషన్ చేసుకునేవారని, ఇక నుంచి క్యూ ఆర్ కోడ్ ద్వారా ఓపీ సేవలను అందించనున్నట్లు తెలిపారు. క్యూ ఆర్ కోడ్‌ను సెల్‌ఫోన్ ద్వారా స్కాన్ చేస్తే ఓపీ చిట్టి రిజిస్ట్రేషన్ అవుతుందని పేర్కొన్నారు. సీఎస్ ఆర్ఎంవో జగదీశ్వర్, డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఆఫీస్ సూపరింటెండెంట్ రవికిశోర్, రామాంజనేయులు, రాజేంద్రప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సునీల్, భిక్షపతి, వెంకటేశ్వర్లు, సపోర్ట్ ఇంజినీర్, ఈహెచ్ఎంఐఎస్ శ్రీకాంత్, డాటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాస్, కావ్య, అరుణ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత.. నలుగురిపై కేసు

కురవి, మే 10: పోలీసులు, సివిల్ సప్లై జిల్లా అధికారులు సంయుక్తంగా శుక్రవారం చేసిన దాడిలో పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఎస్సై గోపి తెలిపిన వివరాల